సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,23 నవంబర్ 2024


# బ్యాంకు గ్యారంటీలు సకాలంలో సమర్పించాలి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఖరీఫ్ 2024-25 ధాన్యం సేకరణ ప్రక్రియకు సంబంధించి రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీలు సకాలంలో సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్‌లో ఖరీఫ్ 2024-25 సీజన్ ధాన్యం సేకరణ సన్నద్ధతలో భాగంగా జిల్లాలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో జేసీ రాహుల్ మీనా.. పౌరసరఫరాల సంస్థ, పౌరు సరఫరాల శాఖ అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. రైతు సేవ కేంద్రాల ద్వారా రైతులు వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలింపు, గోను సంచులు, బ్యాంకు గారెంటీలు, సీఎంఆర్ తదితర అంశాలపై జేసీ రాహుల్ మీనా రైస్ మిల్లర్లతో చర్చించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ ఖరీఫ్ 2024-25 సీజన్ రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 277 రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాగుతుందన్నారు. జిల్లాలో ధాన్యం సేకరణ సక్రమంగా జరిగేందుకు రైస్ మిల్లర్లు సహకారించాలన్నారు. అదేవిధంగా రైస్ మిల్లర్లు సకాలంలో బ్యాంకు గారెంటీలు సమర్పించాలన్నారు. ధాన్యం సేకరణకు అవసరమైన గోను సంచులు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ బియ్యాన్ని అందించాలని ఆయన రైస్ మిల్లర్ల ప్రతినిధులు సూచించారు. రైస్ మిల్లర్లు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ ఎం.దేవుల నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ. ప్రసాద్, రాష్ట్ర రైస్ మిల్లర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కె. సూర్య ప్రకాష్, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధనకు
# ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలి

- భవిష్యత్తును నిర్దేశించే జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అలవర్చాలి
- చెడు వ్యసనాలు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా నిశిత పరిశీలన చేయాలి
- డిసెంబర్ 7న నిర్వహించే మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని అంశాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించే దిశగా ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో కాకినాడ జేఎన్టీయూ అలుమ్ని ఆడిటోరియంలో నిర్వహించిన మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. డీఈవో పి.రమేష్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల ఎన్రోల్మెంట్, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు నివారణకు చర్యలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన, మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్స్ నిర్వహిణ, ఉపాధ్యాయులు హాజరు, అటల్ టింకరింగ్ ల్యాబులు, అపార్ నమోదు, శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరు, పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్..మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానో పాధ్యాయులతో క్షుణ్ణంగా సమావేశంలో చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భావితర పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల ప్రత్యేక పాత్రని,విద్యార్థుల అన్ని అంశాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలన్నారు. సమాజంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా నిలిచేందుకు, తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోనేందుకు అవసరమైన జీవన నైపుణ్యాలను పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు అలవర్చాలన్నారు. చిన్నపిల్లల లైంగికవేధింపులకు గురికాకుండా ఉండేందుకు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

ప్రధానంగా మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలు బారిన పడకుండా ఉండేందుకు విద్యార్థులను రోజు ఉపాధ్యాయులు నిశిత పరిశీలనచేసి సరైనమార్గదర్శనం చేయాలన్నారు. జిల్లాలో నూరు శాతం ఉపాధ్యాయులు హాజరు నమోదయ్యేలా మండల విద్యాశాఖ, ప్రధాన ఉపాధ్యాయులు చూడాలన్నారు. అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కింద జిల్లాలో 49 సైన్స్ ల్యాబులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.విజ్ఞాన శాస్త్రాల పట్ల విద్యార్థుల్లో ఆసక్తిని పెంపొందించే విధంగా పలు ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. ఈ ల్యాబ్‌ల సక్రమ నిర్వహణకు ఆరునెలల పాటు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు శాశ్వత సంఖ్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంటు రిజిస్టర్‌లో భాగంగా (అపార్) కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థుల విద్య వివరాలను భద్రపరుస్తారన్నారు. జిల్లాలో అపార నమోదు ప్రక్రియలో వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలన్నారు. అపార నమోదు ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవు తున్న సమస్యలను జిల్లా కలెక్టర్..ప్రధానోపాధ్యా యులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. రానున్న డిసెంబర్ 7న నిర్వహించే తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాల న్నారు.ఈకార్యక్రమానికి సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు ఇతర సభ్యులను భాగస్వామ్యం చేసి ప్రశాంత వాతావరణంలో అన్ని పాఠశా లల్లో సమావేశాలు జరిగేలాచూడాలన్నారు.పదోతరగతి పరీక్షలకు మూడు నెలల మాత్రమే సమయం ఉందని పబ్లిక్ పరీక్షల దృష్ట్యా పదోతరగతి విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. వివిధ అంశాల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం కింద నాణ్యమైన, శుచి శుభ్రతతో కూడిన రుచికరమైన భోజనం విద్యార్థులకు అందించేలా ప్రాధానోపాధ్యాలు సక్రమ పర్యవేక్షణలో చేయాలని సూచిం చారు.సమీక్ష సమావేశంలో ఉపవిద్యాశాఖ అధికారులు, అన్ని మండ లాల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల, సమగ్ర శిక్ష, ఏపీఈ డబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కళారంగ సేవకులకు ఘన సత్కారం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** కోనసీమ ప్రాంతంలో అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం స్థాపించి కవులు, కళాకారులను, సమాజసేవకులను సత్కరించి ప్రోత్సాహించడం కళారంగాన్ని గౌరవించడమే అన్నారు. అంతరించుపోతున్న కళారంగాన్ని కాపాడుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని రాజమహేంద్రవరం స్పెషల్ ప్రోడక్షన్ ఫోర్స్ ఎస్పీ కె.నరసింహారావు అన్నారు. గంగలకుర్రులో అరిగెల బలరామమూర్తి సాహితీ కళాపీఠం ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను కళాపీఠం కన్వీనర్ అరిగెల బలరామమూర్తి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కవులు, రచయతలు, కళాకారుల విశిష్టతను ప్రస్తుత తరానికి తెలిసేలా అవగాహనలు కల్పించడమే కాకుండా వాటి ప్రాముఖ్యతను తెలియజేయాలన్నారు.

ఈ సందర్భంగా కవితా పోటీలను నిర్వహించారు. అనంతరం పోటీలలో పర్యావరణ పరిరక్షణ వచన కవితా పోటీలలో రాజమహేంద్రవరంకు చెందిన అంజనాగాయత్రికి కవితా పురస్కారం, షేక్ ఖాథర్ వలీకి కళా పురస్కారం, ఇంటిలిజెన్స్ ఎస్సై జి.రామకృష్ణకు కవితా ప్రోత్సాహక పురస్కారం, యల్లమిల్లి నాగసుధాకొండకు సేవా రంగం పురస్కారాలను అందజేశారు. అంతకముందు అరిగెల బలరామమూర్తి పుట్టినరోజు సందర్భంగా పలువురు గజమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ. కార్యక్రమంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్, ఫిలిమ్ ఇండస్ట్రీ రచయత, డైరెక్టర్ పడాల శివ సుబ్రహ్మణ్యం, టి.గనిరెడ్డి, దీపక్ రాజ్, ఉదయ్ స్కర్, పుల్లేపు వెంకటేశ్వరరావు, మాలే శ్రీ నివాస్ నగేష్, అరిగెల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వన భోజనం కార్యక్రమానికి హాజరైన ఐటీడీఏ పీవో అపూర్వ భరత్





**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు గిరిజన గురుకుల పాఠశాల నందు శుక్రవారం జరిగిన వనభోజన మహోత్సవానికి చింతూరు ప్రాజెక్ట్ అధికారి అపూర్వభారత్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం ఆహ్వానించడం జరిగింది. ఈ వనభోజన మహోత్సవంలో ఐటీడీఏ పీవో కొంత సేపు విద్యార్థులతో ఆటలాడి మాట్లాడి గడపడం జరిగింది. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. వంటలు బాగున్నాయని మెచ్చుకుని పాఠశాల కుక్కులను అభినందించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో కొంతసేపు క్రికెట్ ఆడారు. పాఠశాల కావలసిన లైబ్రరీ పుస్తకాలను ఐటీడీఏ ద్వారా అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలను తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కళాశాల ప్రిన్సిపల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అప్రమత్తంగా ఉండాలి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** బాలికలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైన అసభ్యంగా ప్రవర్తించి ఇబ్బంది పెట్టిన తక్షణం 1098, 112 నెంబరు పిర్యాదు చేయాలని వన్ స్టాప్ సెంటర్ ఇన్చార్జి శైలజ తెలిపారు. కాకినాడ జగన్నాధపురం చర స్కేర్ సెంటర్ లోగల సెంటెన్స్ హైస్కూల్లో మహిళా స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మహిళలు బాలల చట్టలపై అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి స్కూల్ సెకంట్ అసిసెంట్ ఇన్చార్జి హెచ్.ఎం. అమృతవల్లి స్వాగతం పలికారు. కార్యక్రమానికి అంగన్వాడి సూపర్వైజర్ ప్రభావతి అద్యక్షత వహించగా వన్ స్టాప్ సెంటర్ ఇన్చార్జి శైలజ ముఖ్యఅతిధిగాను వన్ టౌన్ వుమెన్ పోలీస్ శిరిషా విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధులు శైలజ, శిరిషా, ప్రభావతి చిన్నారులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పట్ల అవగాహన, మహిళా బాలల చట్టాలపై అవగాహన కల్పించి వారికి పరీక్షను నిర్వహించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిధులు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమం వివరాలను శైలజ శిరిషా, ప్రభావతి మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ బ్లూకోట్ కానిస్టేబుల్ పురుషోత్తమ్ నాగరాజు, వార్డు సచివాలయం మహిళా పోలీస్లు పద్మజ, శ్రీలక్ష్మీ నాగసాయి, అంగన్ వాడిలు సరోజనిదేవి, పార్వతి, సుబ్బలక్ష్మి, రామలక్ష్మీ, దయావతి, పోసిరత్నం శ్రీనమ్మి, విజయ కుమారి, కృష్ణవేణి, దుర్గా, బొజ్జమ్మ పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## పది ప్రాంతాలలో లయన్స్ ఆధ్వర్యంలో డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు






**రాజమండ్రి,మేజర్‌న్యూస్ :** లయన్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఓ.ఎన్.జి.సి. కాంట్రాక్టర్ల అసోసియేషన్ బిల్డింగ్‌లో నిర్వహించిన డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు మరియు డయాబెటిక్ అవేర్నెస్ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడింది. ఇందులో అక్కడి యోగా క్లాసులకు వచ్చే సుమారు 100 మందికి డాక్టర్ అశోక్ కుమార్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.అశోక్ కుమార్ మాట్లాడుతూ చక్కెర వ్యాధి పట్ల నిర్లక్ష్యం వహించరాదని, ప్రాణాంతక వ్యాధిగా వుండటం ఆందోళన కలిగించే అంశంగా వుందన్నారు. చికిత్స మరియు మందుల వినియోగంతో పాటు క్రమంతప్పకుండా వ్యాయామము చేయాలని సూచించారు. డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు క్లబ్ ప్రెసిడెంట్ మద్దుల వి.ఎస్. శ్రీరామ గుప్త నేతృత్వం వహించగా, క్లబ్ అడ్మిన్ గ్రంధి లక్ష్మి వసంత కుమారి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుప్త మాట్లాడుతూ మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన శైలి డయాబెటిస్ రోగులు పెరగడానికి కారణమవుతోందని అన్నారు. ఈ నెలలో వచ్చిన ప్రపంచ డయాబెటిక్ దినోత్సవాన్ని పురస్కరించుకుని 10 ప్రదేశాలలో 1500 మందికి డయాబెటిక్ స్క్రీనింగ్ మరియు అవేర్నెస్ క్యాంప్స్ నిర్వహించబోతున్నట్లు తెలియచేశారు. పది ప్రాంతాలలో నిర్వహించనున్న డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు మరియు డయాబెటిక్ అవేర్నెస్ కార్యక్రమాల తాలుకు బ్రోచర్లలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సహకరించిన యోగా మాస్టర్ బిక్కిన శివను సత్కరించారు.

# బాంధవ్యాల కోసమే వనమహోత్సవం





**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:** స్నేహబాంధవ్యాలు మెరుగుపరచుకోవడం కోసమే వనమోతస్వాలు నిర్వహించడం జరుగుతుందని ప్రముఖ వైద్యులు సకిరెడ్డి విజయబాబు అన్నారు. శుక్రవారం ఏలేశ్వరంలో ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ మానవ సంబంధాలు దూరమవుతున్న నేటి సమాజంలో ఇలాంటి వనమోత్సవాల ద్వారా బాంధవ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు. ఒకరినొకరు అర్థం చేసుకుంటూ. ప్రకృతి ఒడిలో కొంత సమయం గడపడం ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు, బాంధవుడు మెరుగుపడతాయన్నారు,

అలాగే ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు నిర్వహించే కార్యక్రమాలను ఈ సందర్భంగా కొనియాడారు. ప్రకృతిని పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పరిరక్షణ సమితి చేపట్టే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సందర్భంగా ఆయన కోరారు. ప్రధానంగా మానవాళికి ముప్పు కలిగించే ప్లాస్టిక్ పై ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు పోరాటం చేస్తున్నారని ఈ పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతునిస్తూ వారిని ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులుతమ కుటుంబ సభ్యులతో ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమానికి గోళ్ళ నాగేశ్వరరావు, వేల్పుల సూరిబాబు, కరో సత్యనారాయణ, రౌతు సహదేవుడు,కోరాడ నారాయణ రావు, జోగా సుకుమార్రావు, సిరి ఫుడ్ కృష్ణ, జ్యోతుల నాగ సత్య శ్రీనివాస్, కోట శ్రీనివాస చక్రవర్తి తదితరులు నాయకత్వం వహించారు.

# గంజాయి రవాణాకు గిరిజనులు దూరం కావాలి

- రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** మారుమూల గిరిజన గ్రామాల్లో ప్రజలు గంజాయి పంట, రవాణా, చెడు వ్యవహారాలకు దూరం కావాలని, అభివృద్ధి, సంక్షేమ పథకాలకు చేరువ కావాలని రంపచోడవరం డిఎస్పీ జి.సాయి ప్రశాంత్ పిలుపునిచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు మేరకు రంపచోడవరం డిఎస్పీ సాయి ప్రశాంత్ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా వై.రామవరం మండలంలో మారుమూల గిరిజన గ్రామాల్లో శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా ఒడియా కొప్పులకోట గ్రామంలో పలు సంక్షేమ కార్యక్రమాలు గిరిజనులతో నిర్వహించారు. గిరిజనులకు దుప్పట్లు, ఆకుకూర విత్తనాలు పంపిణీ చేశారు. అలాగే గిరిజన పిల్లలకు పుస్తకాలు, వాలీబాల్ కిట్లు పంపిణీ చేసారు. అనంతరం సంక్షేమ కార్యక్రమాలతో పాటు వై.రామవరం మండలం ఎగువ ప్రాంతానికి సంబంధించిన పాతకోట పంచాయతీకి చెందిన గిరిజన మారుమూల ప్రాంతాలైన ఒడియా కొప్పులకోట, రెడ్డికొప్పులకోట, జనమగుడా గంగనూరు గ్రామ ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రధాన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం గిరిజన ప్రజలతో కలిసి సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజన యువతతో కలిసి వాలీబాల్ క్రీడలో పాల్గొన్నారు. అనంతరం గంగనూరు, పులుసు మామిడి పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సాయి ప్రశాంత్ గిరిజన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజనులంటే తమకు ఎంతో అభిమానం ఉందన్నారు. అయితే ఎవరు గంజాయి సాగు, రవాణా జోలికి ఎట్టి పరిస్థితుల్లోను వెళ్ళవద్దని సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి గంజాయిని పూర్తిగా దూరం చేసే బాధ్యత ప్రభుత్వ అధికారులతో పాటు పంచాయతీ సర్పంచులకు, గ్రామ పెద్దలకు, గ్రామస్తులకు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మారేడుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, గుర్తేడు సబ్ ఇన్స్పెక్టర్ సాయికుమార్, గుర్తేడు, పాతకోట సర్పంచులు, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మేడిది చిన్నాకు పితృవియోగం



**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** అంబాజీపేట పీహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మేడిది జానకీ రంగ ప్రసాద్ (చిన్నా)కు పితృవియోగం కలిగింది. చిన్నా తండ్రి మేడిది గోపాలం (87) శుక్రవారం ఉదయం ఇంటివద్దే మృతి చెందారు.

ఆయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గోపాలం అంబాజీపేటలో ప్రముఖ కొబ్బరి వ్యాపారిగా, అభ్యుదయ రైతుగా పేరుగాంచారు. గోపాలం మృతి పట్ల పలువురు సంతాపం తెలిపి ఆయన కుమారుడు చిన్నాను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.


## పుల్లేటికుర్రులో అగ్ని ప్రమాదం

- రూ.2లక్షలు ఆస్తి నష్టం

**అంబాజీపేట, మేజర్ న్యూస్ :** పుల్లేటికుర్రు ఇందిరానగర్‌లో శుక్రవారం ఉదయం జరిగిన విద్యుత్ షార్ట్ కారణంగా తాటాకింటికి నిప్పంటుకుని కాలిబూడిదయ్యింది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నేదునూరి ప్రసాద్‌కు చెందిన తాటాకిల్లుకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో నగదు రూ.10వేలతో పాటు ఫర్నీచర్, వాషింగ్ మిషన్, టీవీ, సైకిల్, గృహోపకర వస్తువులు సర్వం కాలి బూడిదయ్యాయి. సంఘటన స్థలానికి అమలాపురం అగ్నిమాపక అధికారి కె.వి.ఎన్. కొండబాబు ఆధ్వర్యంలో బలరామ్ తన సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ.2 లక్షలు ఆస్తి నష్టం సంబవించినట్లు తెలిపారు. సర్పంచ్ జల్లి బాలరాజు,పంచాయతీ కార్యదర్శి ఎల్.లక్ష్మిపతి, వీఆర్వో కృష్ణమూర్తి, మహిళా పోలీస్ కె.సుష్మ తదితరులు సంఘట స్థలానికి చేరుకుని బాధితులను ఓదార్చారు.

## 26న రంపచోడవరంలో ధర్నా విజయవంతం చేయండి

- ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని రంపచోడవరంలో ఈ నెల 26న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని గిరిజన సంఘం, ప్రజా సంఘాల నేతలు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలపై సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుమేరకు దేశవ్యాప్త నిరసనలో భాగంగా ఈనెల 26న రంపచోడవరం సబ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్ట నున్నఆందోళనను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు జి బేబీరాణి, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు,ప్రజా సంఘాల నేతలు సంయుక్తంగా పిలుపునివ్వడం జరిగింది. ఈ మేరకుశుక్రవారంవారం స్థానిక తాపీ మేస్త్రి సమావేశ భవనంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు అధ్యక్షతన జరిగిన ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో నిరసనపై సమీక్ష, గ్రామీణ ప్రాంతాల్లో ప్రచార కార్యక్రమాలపై చర్చించారు.సమావేశంలో అంగన్వాడి,ఆశ,గిరిజన సంఘం సిఐటియు, డివైఎఫ్ఐ ఇతర ప్రజా సంఘాల నాయకులు.టి శ్రీను,కె జగన్నాథం,ఎం రమేష్,కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సత్యవతి,వీరలక్ష్మి, సూర్యకుమారి,లక్ష్మి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
శనివారం, 23 నవంబర్ 2024


## మహిళలు హక్కులు చట్టాలపై అవగాహనతో ఉండాలి



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** మహిళల సంరక్షణకు ప్రభుత్వాలు అనేక చట్టాలు రూపొందించాయని మహిళలందరూ తమకు వున్న హక్కులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ర్యాలీ గ్రామంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళల సంరక్షణపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.రాము, మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పస్వామి పడి పూజలు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో బ్రహ్మశ్రీ గొడవర్తి ప్రసన్నకుమార్ శర్మ అర్చకత్వంలో శ్రీ ధర్మ శాస్త్రాపీఠం నిర్వాహక అయ్యప్ప స్వామి దీక్ష మాలధారణ స్వాములు సూర్యనారాయణరాజు, డి.చైతన్య ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు పుత్సల వీరన్న, వీర్రాజు, జెట్టి అప్పలరాజు, సూరిశెట్టి కృష్ణ పర్యవేక్షించారు. మహా పడిపూజ ఉత్సవంలో రంపచోడవరం, గోకవరం, అడ్డతీగల, దేవిపట్నం మండలాలకు చెందిన అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, అధిక సంఖ్యలో భక్తులు, యర్రా ఆనందరావు స్వామి, ధార్మిక సంస్థలు వి.హెచ్.పి. ఎస్.ఎస్.ఎఫ్. కార్యవర్గం పాల్గొన్నారని విశ్వహిందూ పరిషత్ రంపచోడవరం జిల్లా సత్సంగ ప్రముఖ్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి తెలియచేసారు.

# పిఠాపురం అభివృద్ధికై సమగ్ర ప్రణాళిక

**– పిఠాపురంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు**
**– ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్**

**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికై ప్రణాళిక మరియు పిఠాపురంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటుకై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వుల ప్రకారం... పిఠాపురం అసెంబ్లీ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. వివిధ లైన్ల మధ్య సమర్థవంతమైన సమన్వయాన్ని కలిగి ఉండటానికి నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి శాఖలు ప్రతిపాదించబడ్డాయి.దీని ప్రకారం...పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్‌ను ప్రభుత్వం దీని ద్వారా సృష్టిస్తుంది. పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధికి కింది లక్ష్యాలతో పిఠాపురంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు కానుంది. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి సీనియర్ టైమ్ స్కేల్‌లో ఏపీ కేడర్‌కు చెందిన ఏఐఎస్ అధికారి లేదా ఆర్డీవోస్ గా పనిచేసిన సీనియర్ డిప్యూటీ కలెక్టర్లు మరియు జిల్లా మేజిస్ట్రేట్ పిఠాపురం ఛైర్మన్‌గా, ప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారిగా ఉంటారు. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల ప్రణాళిక మరియు అమలుకు ప్రత్యక్ష బాధ్యత మరియు వివిధ విభాగాల అధికారుల విధులు మరియు బాధ్యతలు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ పర్యవేక్షించనున్నారు. స్థూల-ఆర్థిక వృద్ధిని సాధించడానికి కార్యక్రమాలు/ప్రాజెక్టలు/స్కీమ్‌లను అమలు చేయడం, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను గ్రహించి, 'పేదరికం లేని' లక్ష్యాన్ని సాధించడానికి పబ్లిక్, ప్రైవేట్, వ్యక్తుల భాగస్వామ్యంతో కృషి చేస్తారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాంతానికి తగిన స్థాయి అవసరమైన అధికారాలు మరియు బాధ్యతలను, ప్లానింగ్, పంచాయతీ రాజ్ మరియు ఆర్డబ్ల్యూఎస్ (ఇంజనీరింగ్ విభాగం), రోడ్లు మరియు భవనాలు, జలవనరులు, విద్యుత్ డి ఆర్ డి ఏ మరియు డ్వామా సహా పంచాయత్ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అడవి, పాఠశాల విద్య మరియు ఉన్నత విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, హార్టికల్చర్ సెరికల్చర్, పశు సంవర్ధకము, అన్ని సంక్షేమ శాఖలు, స్త్రీలు మరియు శిశు సంక్షేమం, పౌర సరఫరాలు, హౌసింగ్, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది అందరూ పిఠాపురం ఏరియా యొక్క పరిపాలనా నియంత్రణలో ఉండనున్నారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్రమం తప్పకుండా అన్ని శాఖలు మరియు సంబంధిత అధికారులు/సిబ్బంది సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. సిబ్బంది తీరు మండలానికి అనుగుణంగా లేని విభాగాల విషయంలో (ఉదా. పరిశ్రమలు / ఐటి / ఎండోమెంట్స్) అటువంటి శాఖల జిల్లా అధిపతులు సమీక్ష సమావేశాలకు హాజరు కావడానికి జిల్లాలోని సీనియర్ అధికారి హాజరవుతారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ఎవరినీ రిలీవ్ చేయకూడదు. అతని/ఆమె స్థానంలో ప్రత్యామ్నాయం చేరకపోతే బదిలీపై అధికారి/సిబ్బంది, కె. పీడీ, పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ క్యాజువల్‌ను ఆమోదించాలి. పిఠాపురంలో పనిచేస్తున్న గెజిటెడ్ అధికారులందరి లీవ్‌లు మరియు టీఏ బిల్లులు ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో ఉంటాయి. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి ఏదైనా కాల్ చేయడానికి అధికారం ఉంది. ఏదైనా నియంత్రణ మరియు అభివృద్ధి పనులను రికార్డులు, తనిఖీ మరియు పిఠాపురంలో పనిచేస్తున్న అధికారులపై వచ్చిన ఆరోపణలపై విచారణ చేసే అధికారం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి ఉంటుంది. పై అధికారులందరి గోప్య నివేదికలు మరియు వార్షిక సంతకం, మండల స్థాయి అధికారుల రహస్య నివేదిక, పైన పేర్కొన్నవి ఏమైనప్పటికీ... అధికారుల అధికారాలు, పాత్రలు మరియు బాధ్యతలు పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ నియోజకవర్గ పరిధిలో పని చేయాలి. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం ద్వారా పాలించబడుతుంది. మున్సిపల్‌తో పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ సంప్రదింపులు జరిపింది. కమీషనర్ అభివృద్ధి కోసం వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలను సిద్ధం చేసి అమలు చేయవచ్చు.మునిసిపల్ ప్రాంతం యొక్క స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధన మరియు 'జీరో పేదరికం', పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పిడి, రాష్ట్రం మంజూరు చేసిన అభివృద్ధి పనులు/కార్యక్రమాలను సమీక్షించి పర్యవేక్షిస్తారు. పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ పీడీ ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు పై పనులు/స్కీమ్‌లను పర్యవేక్షిం చడం జరుగుతుంది. ప్రణాళికా విభాగం రాష్ట్ర స్థాయిలో నోడల్ విభాగంగా ఉంటుంది. పిఠాపురం ఏరియాలో చేపట్టే కార్యక్రమాలను పర్యవేక్షించడం మరియు డెవలప్‌మెంట్ అథారిటీ మరియు పోస్టుల సృష్టి మరియు కేటాయింపు కోసం చర్యలు తీసుకోవడం, ఫైనాన్స్‌తో సంప్రదించి పిఠాపురం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి నిధులు సమకూరుస్తారు.





## చట్ట వ్యతిరేకత కార్యక్రమాల్లో పాల్గొనవద్దు

**– సీఐ దుర్గాప్రసాద్**



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్ డివిజన్ ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా ఆధ్వర్యంలో, చింతూరు సర్కిల్ సీఐ టి.దుర్గాప్రసాద్ మరియు చింతూరు పోలీస్ సిబ్బంది, ఏఎస్ఎస్ పార్టీ సంయుక్తంగా ఏడుగురాళ్లపల్లి పంచాయతీ, వెంకటాపురం గ్రామంలో శుక్రవారం సందర్శన చేసి, స్థానిక గుత్తికోయ గ్రామస్తులతో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో సీఐ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ స్థానిక ప్రజలు ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొనరాదని, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులతో సంబంధం కలిగి ఉండకుండా, అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని పోలీసువారికి తెలియజేయాలని కోరడం జరిగింది. రానున్న చలికాలం దృష్టిలో ఉంచుకుని, వృద్ధులు ఇబ్బంది పడకుండా దుప్పట్లు పంచడం జరిగింది. యువతకు వాలీబాల్ కిట్టు అందజేసి, వారిని క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవాలని తెలియజేయడం జరిగింది. బాలబాలికలకు చదువు యొక్క ఆవశ్యకతను తెలియజేసి, చిన్నపిల్లలను విధిగా చదివించాలని తల్లిదండ్రులకు చెప్పడం జరిగింది. బాల్యవివాహాలు చేయకుండా పిల్లల భవిష్యత్తుకు మంచి అవకాశాలు కల్పించుకోవాలని, అలాగే పోలీసువారు ఏర్పాటుచేసిన ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యమును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలియజేయడం జరిగింది.

## నేడే లయన్స్ గవర్నర్ రాక



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** లయన్స్ జిల్లా గవర్నర్ ఇ.వి.వి.ఈశ్వర్ కుమార్ అధికారిక పర్యటనలో భాగంగా శనివారం(23) లయన్స్ ఎలైట్ క్లబ్‌ను ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సందర్శించనున్నారు. వీరికి అధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ, కార్యదర్శి డాక్టర్ కవికొండల వరప్రసాద్ లు సంయుక్తంగా స్థానిక అచ్చంపేట జంక్షన్‌లో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతారు. అనంతరం అచ్చంపేట జంక్షన్‌లో ఉన్న శివాలయాన్ని గవర్నర్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడ నుండి లయన్స్ ఎలైట్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మహర్షి రెసిడెన్షియల్ స్కూల్ ప్రాంగణంలో కార్తీకమాస సందర్భంగా నిర్వహిస్తున్న పూజా కార్యక్రమంలో గవర్నర్ దంపతులు పాల్గొంటారు. క్లబ్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటును ప్రారంభించి స్కూలుకు అందజేస్తారు. అనంతరం చెవి మరియు దంత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. పాఠశాల పరిసర ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గవర్నర్ ఈశ్వర కుమార్ ప్రారంభిస్తారు. లయన్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా ఉన్న ఫీడ్ ద హంగర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. పాఠశాల పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేస్తారు. లయన్స్ ఎలైట్ బోర్డు సభ్యులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొని గవర్నర్ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12:15 నిమిషాలకు గవర్నర్ అధికారిక పర్యటన సమావేశంలో పాల్గొని క్లబ్ సభ్యులు ఉద్దేశించి. క్లబ్ వ్యవస్థాపకులు లయన్స్ పి.డి.జి ముంజులూరి విశ్వేశరరావు కార్యక్రమాన్ని గవర్నర్ ఈశ్వర కుమార్ ప్రారంభిస్తారు. లయన్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా ఉన్న ఫీడ్ తీ హంగర్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. పాఠశాల పిల్లలకు పుస్తకాలను పంపిణీ చేస్తారు. లయన్స్ ఎలైట్ బోర్డు సభ్యులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొని గవర్నర్ ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 12:15 నిమిషాలకు గవర్నర్ అధికారిక సమావేశంలో పాల్గొని క్లబ్ సభ్యులు ఉద్దేశించి ప్రసంగిస్తారు.

## ఏజెన్సీ పాఠశాలల్లో సదుపాయాలు కల్పించాలి

**– జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బాబు**





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గురుకుల, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బాబు ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పట్ల మెజిస్ట్రేట్ బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉత్తర్వులు మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా రాజమండ్రి ఏడో మేజిస్ట్రేట్, రంపచోడవరం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు ఇన్చార్జి మెజిస్ట్రేట్, మండల న్యాయసేవాదికార సంస్థ చైర్మన్ పి.బాబు శుక్రవారం రంపచోడవరం గురుకుల బాలికల కళాశాల ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల కళాశాల విద్యార్థులతో మేజిస్ట్రేట్ బాబు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలు, బోధన తీరు, మౌలిక సదుపాయాలు పరిశీలించి, అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మెజిస్ట్రేట్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విద్యా, వైద్యం కొరకు ఎక్కువ మొత్తంలో నిధులు ఖర్చు పెడుతున్నా, ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు విషయంలో సరిగా అందించడం లేదని, తక్షణమే విద్యార్థులకు త్రాగునీరు, మౌలిక సదుపాయాలు, మరుగుదొడ్ల సహా అన్ని ఏర్పాట్లు చేయాలని కళాశాల ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. అలాగే రోగాలు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని మెజిస్ట్రేట్ బాబు హెచ్చరించారు. కళాశాలలో హాస్టల్ వసతి గదుల్లో, హాస్టల్ ప్రాంగణంలో అవసరమైన లైట్లు ఏర్పాటు చేయడంపై విద్యార్థినులు మెజిస్ట్రేట్ కు ధన్యవాదాలు తెలిపారు. గతంలో గురుకుల పాఠశాలను తనిఖీ చేసి చెప్పినప్పటికీ ఎటువంటి మార్పులేదని మేజిస్ట్రేట్ పి.బాబు ఆగ్రహం వ్యక్తం చేసారు. నాణ్యత లేని కూరగాయల వాడకం, అపరిశుభ్రత కలిగిన మరుగుదొడ్ల నిర్వహణ పట్ల, నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యంపై మేజిస్ట్రేట్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పనితీరులో మార్పు కనబడకపోతే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మెజిస్ట్రేట్ వెంట సీనియర్ న్యాయవాది ఎం.వి.ఆర్ ప్రకాష్, స్థానిక ఎస్ఐ సాదిక్ పాల్గొన్నారు.

## తీసేసిన రిజర్వేషన్లను పునరుద్ధరించాలి

**– కాపు వన సమారాధనను విజయవంతం చేయాలి**
**– కాపు సద్భావన సంఘం నేతలు వెల్లడి**



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** తమకు తొలగించిన బీసీ రిజర్వేషన్ తిరిగి పునరుద్ధరించాలని ఆంధ్ర కాపు సద్భావన సంఘం నేతలు పేర్కొన్నారు. తొలగింపు వల్ల గడచిన సుమారు 70 ఏళ్ల కాలంలో కాపు జాతి అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఈ ఆదివారం కాకినాడ ఎన్ఎఫ్సిఎల్ రోడ్డులో ఉన్న శుభం కాపు కళ్యాణ మండపంలో కాపు కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించి అందులో సుమారు 36 మంది కాపు ప్రజాప్రతినిధులకు సన్మానం చేస్తున్నట్లు వారు చెప్పారు. శుక్రవారం కాపు కళ్యాణ మండపంలో వారంతా విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దాసు మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులకు, మంత్రులకు, ఎమ్మెల్సీలకు, వివిధ పదవులు చేస్తున్న నాయకులకు సన్మానించి వారికి మరింత గౌరవాన్ని పెంచే విధంగా ఈ సంవత్సరం జరిగే వన సమారాదన కార్యక్రమం జరుగుతుందన్నారు. అలాగే కాపులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని పథకాలు వచ్చే విధంగా కృషి చేయాలని తమ నాయకులను కోరుతున్నామని అలాగే తాము ఏ కులానికి వ్యతిరేకం కాదని కేవలం తమకు రావాల్సిన నిధులు, రిజర్వేషన్ల గురించి మాత్రమే తమ ప్రయత్నమన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా పోటి చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగే వన సమారాదన కార్యక్రమం విజయవంతం కావాలని దానికి ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాపు సద్భావన సంఘం నాయకులు బసవా ప్రభాకరరావు, చిట్నీడి శ్రీనివాస్, పేపకాయల నానాజీ, అడబాల సత్యనారాయణ, రామదేవు సీతయ్య దొర, రెడ్నం రాజా, కూరాకుల చినబాబు, మాధవరపు తిరుమలరావు, జల్లు రంగనాయకులు, జంక్షన్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మహారాణి వారి 189వ వర్ధంతి

**– కార్యనిర్వాహణాధికారి ఆధ్వర్యంలో వస్త్రదానం, అన్నదానం**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో మహారాణి సత్రం నందు శుక్రవారం మహారాణి సత్రం వ్యవస్థాపకురాలు శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతాయమ్మ జగపతి బహద్దూర్ మహారాణి వారి 189వ వర్ధంతి కార్యక్రమం సత్రం కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఓ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ పూజా కార్యక్రమాలు నిర్వహించి, మహారాణి వారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ అన్నార్తులకు, విద్యార్థులకు, పేదలకు వస్త్రదానం, అన్నదానం ప్రధాన ఆశయంగా 1828లో మహారాణి బుచ్చి సీతాయమ్మ పెద్దాపురంలో ఈ సత్రం నెలకొల్పి 555 ఎకరాల భూమి స్థిరాస్థిగా ఏర్పరచినట్లు ఆయన తెలిపారు. ఆ స్థిరాస్థిపై వచ్చే ఆదాయంతో మహారాణి ఆశయం మేరకు అన్నదానం నిరాటంకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సత్రం శిథిలావస్థకు చేరడంతో రానున్న 2028లో 200 సంవత్సరాలు పూర్తికానున్న నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల సహకారంతో సత్రం పున:నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు ఇఓ కాట్నం జగన్మోహన శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఆయన చేతుల మీదుగా వస్త్రదానం అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సత్రం సిబ్బంది రాజుబాబు, కుమార్, దుర్గాప్రసాద్, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రమదాన కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**– ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్**





**చింతూరు, మేజర్‌న్యూస్ :** చింతూరు డివిజన్లోని శ్రమదాన కార్యక్రమంలో ఈ ప్రాంత ప్రజలు భాగస్వాములు కావాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భారత్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా ప్రజలందరూ భాగస్వాములు అవ్వాలని, అంటువ్యాధులు ప్రబలకుండా అందరం కలిసికట్టుగా వ్యక్తిగత శ్రమదానం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. చింతూరు డివిజన్ కేంద్రంలో సంత మార్కెట్కు వచ్చే గిరిజనులకు అంటు వ్యాధులు ప్రబలకుండా అందరం కలిసికట్టుగా శ్రమదాన కార్యక్రమంతో పరిసరాల పరిశుభ్రతంగా ఏర్పాటు చేసుకునే బాధ్యత మన ప్రాంత ప్రజలపై ఉందని ఆయన అన్నారు. చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో ప్రతి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రత చేసుకొని ఎక్కడికి అక్కడ జంగిల్ క్లియరెన్స్ చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ నాలుగు మండలాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పరిసరాలు పరిశుభ్రత శ్రమదానం ద్వారా ప్రతి శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. చింతూరు డివిజన్లోని పర్యటక ప్రాంతాలలో పరిసరాల పరిశుభ్రత కోసం ఎక్కడికక్కడ హెచ్చరికల బోర్డులు, ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు తినేసి పారేసే చెత్తాచెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఎక్కడికక్కడ పర్యాటక ప్రాంతాలలో చెత్త కుండీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు వాటర్ ఫాల్స్‌లో సెల్ఫీల కోసం దిగకుండా వాటర్ ఫాల్స్ ఒడ్డున ఉండి ఫోటోలు తీసుకోవాలని ఆయన అన్నారు. సోకులేరు పర్యటక ప్రాంతంలో భద్రత వలయాల గురించి హెచ్చరికల ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. పర్యటక ప్రాంతాలకు వచ్చే పర్యటకులు ప్రమాదాల జరగకుండా చాలా జాగ్రత్తగా ఉండాలని పర్యటకులకు తెలియజేయడం జరిగింది. పర్యాటక ప్రాంతాలలో ముఖ్యమైన ప్రదేశాలలో పర్యటకుల భద్రత ఏర్పాట్లు జరుగుతుందని ప్రాజెక్ట్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలం అధికారులు, వివిధ లైన్ డిపార్ట్‌మెంట్ స్టాఫ్ హాజరు అవ్వడం జరిగింది.

## అన్నదాన భవన నిర్మాణానికి విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి శుక్రవారం విజయవాడకు చెందిన నల్ల కోటేశ్వరరావు సూర్యావతి దంపతులు రూ.50,116 లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్‌రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.


## శెట్టిబలిజ సామాజికవర్గానికి అభివృద్ధి, సంక్షేమంలో పెద్దపీట





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం శెట్టిబలిజ కార్పొరేషన్ సామాజికవర్గానికి అభివృద్ధి, సంక్షేమంలో పెద్దపీట వేస్తుందని శెట్టిబలిజ సంక్షేమ సంఘం సిటీ అధ్యక్షుడు చొల్లంగి వీరబాబు పేర్కొన్నారు. శుక్రవారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్ట్ గా నియమించబడిన వమ్మి బాలాజీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శెట్టిబలిజ నాయకులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కారులో విజయవాడ బయలుదేరారు. నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని, బీసీలకు తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి ప్రత్యేక స్థానం కల్పిస్తుందన్నారు. పార్టీలో కష్టపడినవారిని కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు గుర్తించి శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ గా వమ్మి బాలాజీని నియమించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అన్నారు. అంతేకాక కల్లుగీత కార్మికులకు 10 శాతం మద్యం షాపులను కేటాయించడం ఎంతో హర్షించదగ్గ విషయమని, రానున్న రోజుల్లో శెట్టిబలిజ కార్పొరేషన్‌లో ఉన్న మరెన్నో పదవులను కేటాయిస్తారని కోరుకుంటున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కూనవరం మండల టిడిపి



**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం చూసి రేవులు గూడెం గ్రామంలో తెల్ల ముత్తయ్య ఇల్లు అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న కూనవరం మండలం తెలుగుదేశం పార్టీ సభ్యులు ఆ కుటుంబానికి 11 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఎడవెల్లి భాస్కరరావు పోడియం అప్పారావు చలికాని ఉమ ఉమేష్ పారి సోమయ్య ప్రేమ్చంద్ తోటకూర వెంకటేశ్వరరావు హెచ్ రాము లంబు వాసు ముప్పేనా బోయిన నాగరాజు ఈటీవీ వెంకటేశ్వర్లు తెల్లం తమ్మయ్య అనిగా సూరయ్య తదితరులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగిలో శనివారం లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త అడ్డూరివీర వెంకట సత్యనారాయణ రాజు తెలిపారు. స్థానిక శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సన్నిధిలో వేయించేసియున్న శ్రీ శ్రీ శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారికి కార్తీక మాసం పురస్కరించుకొని 23న ఉదయం 7:30 నుండి మైదాన ప్రాంతాల నుండి వస్తున్న వేద పండితులతో తొలిత గణపతి పూజ,ఏకాదశ రుద్రాభిషేకములు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆ మహా దేవునికి లక్ష బిల్వార్చన పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సత్యనారాయణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల నలుమూలల నుండి భక్తులు తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొనాలని అలానే మధ్యాహ్నం 12:00 నుండి భక్తులకు అన్న ప్రసాదాలు అంద చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు వెంకట సత్యనారాయణ రాజు( కృష్ణ), బి వి ఎస్ ఎన్ గుప్తాలు తెలిపారు.

## కట్నం వేధింపులపై ఫిర్యాదు

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** భర్త అత్తమామలు అదనపు కట్నం కోసం తనను వేధిస్తున్నారంటూ మహిళా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం ర్యాలీ గ్రామానికి చెందిన మోర్త దీవనకుమారికి ఏడాది క్రితం ముక్కామలకు చెందిన మోర్తా నరేంద్రతో వివాహం జరిగింది. వివాహ సమయంలో మూడు లక్షల రూపాయలు కట్న కానుకలు ఇచ్చినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది.

అయినప్పటికీ కొద్ది రోజులు అనంతరం అదనపు కట్నం కోసం భర్త, అత్తమామలు తనను వేధిస్తున్నారని వారి వేధింపుల నుంచి తనకు రక్షణ కల్పించాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించింది. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

## జెఎన్టీయుకెలో "ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ" పై వర్క్‌షాప్







కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్టియుకె ప్రాంగణంలో శుక్రవారం ఉదయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజీ (ఐఎస్‌టి)లోని స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్&టెక్నాలజీస్ మరియు విజయవాడలోని లైలా న్యూట్రా స్యూటికల్స్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో సెనేట్ హాలు నందు "ఇన్నోవేషన్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ" అను అంశంపై ఫార్మశీ ప్రొఫెషనల్స్ మరియు విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా అతిథులుగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్, లైలా న్యూట్రాస్యూటికల్స్ ఆర్&డి జిఎం డా.ఏ.వి.కృష్ణరాజు, ఫార్ములేషన్ డివిజన్ జనరల్ మేనేజర్ డా.జి.కిశోర్ బాబులు విచ్చేశారు.

స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ స్పెషల్ ఆఫీసర్ డా. కె.పద్మప్రియ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఫార్మశీ కోర్సుల విభాగాధిపతి డా.బి.భవానీ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ ఫార్మశీ విద్యార్థులకు 63వ జాతీయ ఫార్మశీ వారోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వినూత్న ఆలోచనలతో సమాజానికి శ్రేయస్కరమైన ఔషదాలను రూపొందించేందుకు కృషి చేయాలన్నారు. జ్ఞానం అనేది భవిష్యత్తు కరెన్సీ వంటిదని, భారతదేశం భవిష్యత్తు విద్యా కేంద్రంగా అవతరించనుందని, అందుకే ప్రపంచం అంతటా భారతదేశ విద్యార్థుల వైపు చూస్తోందన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన వాతావరణంలో ఉంటూ మంచి పరిశోధనలు చేపట్టాలంటే దురలవాట్లకు దూరంగా ఉంటూ రోజూ సూర్యకాంతిని పొందాలని, పుస్తక పఠనం చేయాలని, ధూమపానం, మద్యపానం, మాదకద్రవ్యాల (స్మోకింగ్, ఆల్కహాల్, డ్రగ్స్)కు దూరంగా ఉండటంతోపాటు భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు అత్యుత్తమ ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఫార్మా రంగంలో తమ ఆలోచనలను పరిశోధనలుగా మలచి ఉత్తమ ఔషధాల రూపకల్పనకై కృష చేయాలన్నారు. ప్రపంచం అంతటా ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో ఫార్మసిస్టల యొక్క పాత్ర కీలకమని, ప్రజలు తమకు కావాల్సిన ఔషధాలలో ఉత్తమమైన వాటిని పొందేందుకు వీరు ఎంతగానో కృషి చేస్తున్నాం న్నారు. ఫార్మాసిస్టలకు ఏ రంగంలో లేని డిమాండ్ ఉందని, అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థానాలను అధిరోహించాల న్నారు. లైలాన్యూ ట్రాస్యూటికల్స్ ఆర్&డి జిఎం డా.ఏ.వి.కృష్ణరాజు మాట్లాడుతూ డ్రగ్ డిస్కవరీ అనేది కొత్త ఔషధాల అభివృద్ధితో కూడిన సంక్లిష్టమైన ప్రక్రియ అన్నారు. వ్యాధుల యొక్క జీవ విధానాలను అర్థం చేసుకోవడంతో పాటు ఔషధ లక్ష్యాలను ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. భవిష్యత్తుపై చక్కటి ప్రణాళికతో ముందుకు సాగేందుకు ఫార్మశీ రంగంలోని అన్ని సాంకేతిక అంశాలపై పట్టు సాధించాలన్నారు. మనం నైతిక విలువలతో పనిచేసినపుడు జీవితంలో విజయం సాధిస్తామన్నారు.

డా. జి.కిశోర్ బాబు మాట్లాడుతూ విద్యార్థులుగా మీకోసం మీరు నిలబడేందుకు ప్రయత్నించినపుడు సరైన నిర్ణయాలు తీసుకున్నపుడు కెరీర్‌లో విజయవంతం అవుతామన్నారు. ఫార్మశీ అనేది ఒక గొప్ప వృత్తి అని, వృత్తిపరంగా మొదటిరోజులలో కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. అనంతరం స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ & టెక్నాలజీస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథుల చేతుల మీదుగా మెమెంటోలను బహూకరించారు. ఈకార్యక్రమంలో ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ. బి.టి.కృష్ణ, రీసోర్స్‌పర్సన్‌లు కె.కృష్ణచైతన్య, డా. కె.శ్రీనాథ్, వి.గాయత్రి, ఫార్మశీ విభాగం అధ్యాపకులు, సిబ్బంది, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల ఫార్మశీ మరియు ఎం.ఫార్మశీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరం పుంతలో ముసలమ్మ ఆలయం వద్ద అన్న సమారాధన



పెరవలి, మేజర్ న్యూస్ : మల్లేశ్వరం గ్రామంలో నవంబర్ 22వ తేదీ శుక్రవారం కార్తీకమాసం పురస్కరించుకొని రంగినీడి వారి వీధిలో వెంచేసియున్న శ్రీ పుంత ముసలమ్మ అమ్మవారి గుడి దగ్గర రకరకాల పిండి వంటలతో అన్నసమారాధన అంగరంగ వైభవంగా జరిగినది. అమ్మవారిని దర్శించుకున్న భక్తులందరికి ధన్యవాదములు శ్రీ పుంత ముసలమ్మ ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## మారేడుభాకలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలోని మారేడుబాక గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరం నిర్వహిం చారు. జడ్డంగి వైద్య అధికారి జినాగార్జున వివిధ రుగ్మతలుతో బాధపడుతున్న 64 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ప్రస్తుత కాలంలో ప్రజలుతీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వైద్య అధికారి నాగార్జున వివరించారు. హెచ్ వి చిన్నయమ్మ, సరస్వతి, నూకరత్నం, రాజులమ్మ 104 డిఈఓ శ్రీనివాస్,కనకరాజు, ఆశ వర్కర్లు సేవలు అందించారు.

## సబ్‌జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం సబ్‌జైలును శుక్రవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కె.ప్రకాష్ బాబు సందర్శించి ముద్దాయిల యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట పెద్దాపురం సబ్‌జైల్ సూపరింటెండెంట్ వై.శ్రావణ్‌కుమార్, పెద్దాపురం మండల న్యాయ సేవాధికార కమిటి నందు గల ప్యానల్ లాయర్స్ మడికి రాంబాబు, అత్తిలి ప్రభూజీ, పారాలీగల్ వలంటీర్లు, సబ్‌జైల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన




**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో వేదపండితులు, ఆసాదులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 1000 లీ.బెల్లపు ఊట ధ్వంసం



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి. అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని పెద్దాపురం మండలంలోని కట్టమూరు, మర్లావ గ్రామాలలో ఎక్సైజ్ దాడులు నిర్వహించి, సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 1000లీ.బెల్లపు ఊటధ్వంసం చేయడం జరిగిందని (కట్టమూరులో 600లీ, మర్లావ గ్రామంలో 400లీ.) ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలుపుతూ పెద్దాపురం ఎక్సైజ్ పరిధిలో ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా 0884-2376227 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఎటువంటి సమాచారం ఉన్నా ఈ నెంబరుకు తెలియజేయాలని సిఐ అర్జునరావు తెలిపారు.

## నేటి నుండి (23,24) ఇషా వాలీబాల్ త్రోబాల్ పోటీలు



**రాజానగరం,మేజర్‌న్యూస్ :** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నేటి నుండి రెండు రోజులు(23,24 తేదీల్లో) 16వ ఇషా గ్రామోత్సవం భారతదేశ క్రీడా స్ఫూర్తి సమర్పించు రూరల్ ప్రీమియం లీగ్ 2024 సౌత్ ఇండియా లెవెల్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని వీసీ ఆచార్య వై. శ్రీనివాసరావు కు ఇషా వాలీబాల్ వాలంటీర్లు అందజేసి ఆహ్వానించారు. రెండు రోజుల పాటు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగే వాలీబాల్, త్రో బాల్ పోటీలకు జిల్లా వ్యాప్తంగావివిధ గ్రామాల నుండి క్రీడాకారులు హాజరుకానున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన పురుషులకు మొదటి బహుమతి క్లస్టర్ లెవెల్ లో 9000, 2వ బహుమతి 6000, మూడవ బహుమతి 3000, నాలుగో బహుమతి 2000 అందిస్తారు. అలాగే త్రో బాల్ మహిళలకు క్లస్టర్ లెవెల్ మ్యాచెస్‌లో మొదటి బహుమతి 5000, రెండో బహుమతి 3000, మూడో బహుమతి 2000, నాలుగో బహుమతి1500అందిస్తారు. ఫైనల్ మ్యాచెస్ కోయంబత్తూర్ లోని ఈషా ఆశ్రమంలోని ఆదియోగి ముందు జరుగుతాయని ఇషా ఫౌండేషన్ రాజమండ్రి వాలంటీర్లు తెలియజేసారు.

## బలవర్ధకమైన రేషన్ బియ్యం వినియోగము వలన కలిగే పోషక విలువుల ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏజిపిఓ రంగ ప్రసాద్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రేషన్ బియ్యం బలవర్ధకమైన ఆహారమని కెర్నల్స్ వంటి పోషకాలు ఉంటాయని, భోజనంతో పిండి వంటలు కూడా వండుకుని తినడం వల్ల అందులోని పోషకాలు సమృద్ధిగా అందుతాయని రేషన్ బియ్యం లబ్ధిదారులకు అవగాహన కల్పించడం జరిగిందని రాజమహేంద్రవరం డివిజన్ అసిస్టెంట్ గ్రైన్ పర్చేజింగ్ ఆఫీసర్ (ఏజిపిఓ) రంగ ప్రసాద్ అన్నారు. జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రసాద్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక అన్నపూర్ణమ్మ పేటలో రేషన్ బియ్యం లబ్ధిదారులకు బియ్యం వినియోగం పట్ల కలిగే ఆరోగ్యవంతమైన ప్రయోజనాలను రేషన్ బియ్యం లబ్ధిదారులకు మండల సప్లై అధికారి ఎం.నాగలక్ష్మితో కలసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యంలో కెర్నల్స్ వంటి పోషకాలు ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అందించే రేషన్ బియ్యం బలవద్ధకమైన ఆహారమని, దీనిని భోజనంతో పాటు పిండి వంటలు కూడా వండుకుని తినడం వల్ల అందులోని పోషకాలు సమృద్ధిగా అందుతాయన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని అన్నపూర్ణమ్మపేటలోస్థానికంగా వున్న ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. రేషన్ బియ్యం లబ్ధిదారుల్లో కొంతమంది ఈ బియ్యంలోని పోషక విలువుల ఆవశ్యకత గురించి తెలియక, వీటిని దళారులకు తక్కువ ధరకి విక్రయిస్తున్నారని తెలిపారు. అందువల్ల పోషకాల పరంగా లబ్ధిదారులైన ప్రజలు చాలా నష్టపోతున్నారన్నారు. అందువల్ల రేషన్ బియ్యం వినియోగం వల్ల వచ్చే ఉపయోగాలను ప్రజలకు తెలియజేసేందుకు ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల దగ్గర నుంచి దళారులు ఎవరైనా ఈ విధంగా బియ్యం కొనుటకు ప్రయత్నిస్తే వారి యొక్క సమాచారము సివిల్ సప్లై అధికారులకు తెలియజేయాలని, ఈసందర్భంగా ఏజిపిఓ రంగ ప్రసాద్ అన్నారు.

## న్యాయవాదులకు రక్షణ కల్పించాలి

**– పిఠాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన**




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** న్యాయవాదులకు రక్షణ కల్పించాలని పిఠాపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతుందని, వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయవాదులకు రక్షణ చట్టం కల్పించాలని... డిమాండ్ చేశారు. అనంతరం కోర్టు ప్రాంగణం నుండి నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ... న్యాయవాదుల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే తీవ్ర ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. గతంలోనూ న్యాయవాదులపై దాడులు జరిగిన ఎవరూ పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.రాజారావు, కార్యదర్శి భాస్కర్, శ్రీరామచంద్రమూర్తి, సత్యనారాయణరాజు, సత్య, ప్రసన్న కుమార్, లక్ష్మణ దొర, రాజా, అప్పారావు, మహేష్, రామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్రేయపురంలో పేకాట శిబిరంపై దాడి

**– ఐదుగురు అరెస్ట్**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం లాకుల వద్ద పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి 12,100 రూపాయలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.రాము తెలిపారు.

## ఆదిత్య యూనివర్సిటీలో జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం



**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ గ్రంథాలయ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్మెంట్ ప్రోగ్రాం విజయవంతంగా జరిగింది అని గ్రంథాలయ అధికారి కె. అశోక్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించగా ఎన్.ఐ.టి. వరంగల్ డిప్యూటీ లైబ్రేరియన్ డా. ఇరాన్ ఎం. సెట్టర్, కిర్లోస్కర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ పూణే లైబ్రేరియన్ డా.ఆర్.కె. కిషోర్ పట్నాల ,ఆదిత్య యూనివర్సిటీ ప్రో.వైస్ ఛాన్సలర్. డా.ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డా.జి.సురేష్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వివిధ కళాశాలల నుండి గ్రంథాలయ విభాగం అధికారులు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు. ఈసందర్భంగా డా.ఎం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఒకప్పటి గ్రంథాలయ వ్యవస్థకు నేటి గ్రంథాలయ వ్యవస్థకు ఎంతో వ్యత్యాసం ఉన్నాదని అన్నారు. గూగుల్ రాకతో గ్రంథాలయాలు ప్రాధాన్యం కొంత తగ్గింది అని నేడు ,ఏ.ఐ రాకతో మరింత సన్నగిల్లింది అని తెలిపారు. తమ యూనివర్సిటీ లో అశోక్ నేతృత్వంలో మెరుగైన లైబ్రరీ సేవల కోసం ఆర్టిఫిషల్ ఇంటెలిజెంట్ & ఇన్నోవేటివ్ టూల్స్‌ను ఉపయోగించడంపై జాతీయ స్థాయి లైబ్రేరియన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించడం అభినందనీయం అని అందుకు అశోక్ కుమార్ అండ్ టీమ్ ను అభినందిస్తున్నాను అని అన్నారు. ముఖ్య అతిధులు మాట్లాడుతూ విద్యార్థులను ఆకర్షించే విధంగా గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలుగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. విద్యార్థికి కావలసిన సమాచారం తక్కువ సమయంలో పొందే విధంగా అందుబాటులో ఉంచాలని వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విజ్ఞాన ప్రపంచంలో కాలానుగుణంగా విద్యార్థికి కావలసిన సమాచారం ఎప్పటికప్పుడు అందుబా టులో ఉండేలా కృషి చేయాలి అని తెలిపారు. ఆర్టిఫిసియల్ ఇంటిల్ జెంట్‌ను వినియోగించుకుని గ్రంథాలయాలను విద్యార్థులకు మరిన్ని సేవలు విస్తృత పరిచేందుకు అవకాశాలను అన్వేషించాలి అని అన్నారు. కార్యక్రమం ఆద్యంతం విజ్ఞానదాయకంగా ఫలవంతంగా విజయవంతంగా ముగిసింది అని కె.అశోక్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్య అథిధులను ఆదిత్య యూనివర్సిటీ తరపున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుండే కాకుండా తెలంగాణా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌కు చెందిన 105 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రావు రమేష్, ఇంద్రజ జంటగా నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం

**– నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో..!**




**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించే జీ తెలుగు ఈ ఆదివారం మరో సరికొత్త సినిమాతో రాబోతోంది. విలక్షణ నటుడు రావు రమేష్ ప్రధానపాత్రలో నటించిన మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం చేస్తోంది. కడుపుబ్బా నవ్విస్తూనే ఆలోచింపజేసే కామెడీ అండ్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను మెప్పించిన మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో..! మారుతి నగర్ సుబ్రమణ్యం సినిమా మారుతి నగర్లో నివసించే సుబ్రమణ్యం అనే వ్యక్తికి సంబంధించినది. సుబ్రమణ్యం (రావు రమేష్) గవర్నమెంట్ ఉద్యోగం వస్తుందని ఆశిస్తాడు. కానీ రోజులు గడుస్తున్న కొద్దీ అతని భార్య కళారాణి (ఇంద్రజ) ఇంటి నిర్వహణ బాధ్యత తీసుకుంటుంది. వారి కొడుకు అర్జున్ (అంకిత్ కొయ్య) కూడా నిరుద్యోగి. ఓ రోజు అనుకోకుండా సుబ్రమణ్యం బ్యాంకు ఖాతాలో రూ.10 లక్షలు జమయ్యాయి. ఆ డబ్బు ఎవరిది? సుబ్రమణ్యం తనకు వచ్చిన సమస్య నుంచి ఎలా బయటపడ్డాడు? అనేది తెలియాలంటే వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం సినిమా చూడాల్సిందే. లక్ష్మణ్ కార్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రావు రమేష్, ఇంద్రజ ప్రధానపాత్రల్లో నటించగా, అంకిత్ కొయ్య, రమ్య పసుపులేటి, అజయ్, ప్రవీణ్, హర్షవర్ధన్ కీలక పాత్రలు పోషించారు. ప్రతి ఒక్కరి నటన ప్రేక్షకులను ఆకట్టుకోగా, భావోద్వేగం, హాస్యం మేళవింపుతో సినిమా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. బుజ్జిరాయుడు పెంట్యాల, మోహన్ కార్య సంయుక్తంగా నిర్మించిన మారుతీ నగర్ సుబ్రమణ్యం సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పక చూడండి. వరుస ట్విస్టు, కామెడీతో సాగే మారుతీనగర్ సుబ్రమణ్యం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మారుతీనగర్ సుబ్రమణ్యం, నవంబర్ 24న ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు..!

## గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**– అధికారులను ఆదేశించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** శుక్రవారం కాకినాడు జిల్లాలో శంఖవరం మండల పరిధిలో ఉన్న మారుమూల గిరిజన గ్రామాలు ఆవెల్తి , అనుమర్తి , ఓంద్రేగుల,గ్రామాలను ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామాల ప్రజలు. రోడ్డు సౌకర్యం కల్పించండి మహా ప్రభు.. తరాలు మారినా మా బ్రతుకులు మారలేదు.. ఎస్టీ కమిషన్ సభ్యులు ముందు ఆదివాసీలు కంటతడి పెట్టుకున్నారు. ఇప్పటికీ దీన స్థితిలో నివాసముంటున్నామని కమిషన్ సభ్యుడి ఎదుట ఆదివాసీలు మొర పెట్టుకున్నారు. మారుమూల గిరిజన గ్రామాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ సందర్శించారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ అధికారులను ఆదేశించారు. తర తరాలుగా ఈ అడివినే నమ్ముకొని బతుకుతున్నామని, కనీసం రోడ్డు సౌకర్యం లేదు నిత్యవసర కొరకు కాలినడక ద్వారా వెళ్లి తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఎస్టీ కమిషన్ ముందు ఆదివాసీలు కంటతడి పెట్టారు. ఆరోగ్యం బాగోలేక అనారోగ్యం పాలైతే కనీసం అంబులెన్స్ కూడా రాని దుస్థితి ఉందన్నారు. ఇంతవరకు కుల ధృవీకరణ పత్రాలు లేక ఎలాంటి పథకాలకు నోచుకోలేక ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు. ఆధార్ కార్డ్స్ రేషన్ కార్డ్స్ అర్హులైన వారికి పెన్షన్లు ఇలాంటి ఎన్నో సమస్యలతో సతమతమవుతున్నామని అన్నారు. విధి దీపాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఏ అధికారి కూడా మా గూడానికి వచ్చిన పాపాన పోలేదన్నారు. అక్కడ నివసిస్తున్న గిరిజనులకి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు అందరికి అందుతున్నాయా లేదా గిరిజన ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీపథకాలు 150 రోజులు పనిదినాల ద్వారా అర్హులైన ప్రతి గిరిజన ప్రజలకు ఉపాధికల్పించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇండ్ల జాగా మంజూరు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. కనీసం రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్న అడవి బిడ్డల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి రోడ్డు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరారు. దానికి అనుగుణంగా ఆయా అధికారులు వెంటనే వాటి పై చర్యలు తీసుకోవాలని చెప్పడం జరిగింది . ఆయన గిరిజన మహిళలతో మాట్లాడుతూ బాల్య వివాహాలను చెయ్యడం వల్ల మహిళలలోఆరోగ్యం క్షిణిస్తుంది కావున బాల్య వివాహాలు జరపకూడదని గిరిజన మహిళలకు చెప్పడం జరిగింది. 21 సం॥ నిండిన వారికీ మాత్రమే వివాహం జరుపుకోవాలని అప్పుడే స్త్రీలు పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని, సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణీ స్త్రీలులకు సంపూర్ణంగా ఆహారం తీసుకోవాలని చెప్పడంజరిగింది. పిల్లలను ఉన్నత విద్యను అందించాలని చదువుకుంటే గిరిజనులు అన్ని రంగాలలో రాణిస్తారని శంకర్ నాకు సూచించారు. అన్నీ శాఖల అధికారులతో , ప్రజలతో సమావేశం నిర్వహించి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి కృషిచేయాలని, గిరిజనులకు ప్రభుత్వం ద్వారా అందవలసిన అన్ని పథకాలు 100% అందేలా ప్రతిశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ డాక్టర్ మధు, వరహాలు, కాకినాడ గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఎంపీడీఓ, తాసిల్దార్, జిపిఎస్ యువజన రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ హనుమంతు నాయక్ మండల పోలీస్ అధికారి,వైద్యులు, రాము నాయక్ మండల తదితర శాఖ అధికారులు గిరిజన సంఘాల నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.